క్లుప్తంగా

28న మోడల్ స్కూల్ ప్రవేశ పరీక్ష

పెనగలూరు : మోడల్ స్కూల్‌లో 7,8,9వ తరగతులలో ఖాళీగా ఉన్న సీట్లకు ఈనెల 28న రాత పరీక్ష నిర్వహించనున్నట్లు ఆ పాఠశాల ప్రిన్సిపాల్ సహజ బ్లెస్సీ తెలిపారు. విద్యార్థులు రాత పరీక్ష రాసేవారు నేరుగా పాఠశాలకు వచ్చి ఈనెల 26వ తేదీలోపు తమ పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. రాత పరీక్ష ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు ఉంటుందని వారు తెలిపారు. ఈ రాత పరీక్షకు ఓసీ, బీసీ విద్యార్థులు రూ.150లు, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు రూ.75లు చెల్లించాలన్నారు. ప్రతిభ ఆధారంగా సీట్ల భర్తీ చేయనున్నట్లు ఆమె తెలిపారు.

నేడు వాహనాల వేలం

రాజంపేట : ఈనెల 24న ఎస్ఈబీలో స్టేషన్‌లో వివిధ నేరాలలో సీజ్ చేసిన వాహనాలకు వేలం వేయనున్నట్లు ఎస్ఈబీ ఇన్‌స్పెక్టర్ పీ.శ్రీహరి రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10.30గంటలకు రాజంపేట ఎస్ఈబీ స్టేషన్‌లో కార్యక్రమం ఉంటుందని తెలిపారు.

నేడు ఒంటిమిట్టకు ఎమ్మెల్యే మేడా రాక

ఒంటిమిట్ట : మండలంలో నేడు(శనివారం) రాజంపేట ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి పలు కార్యక్రమాలలో ముఖ్య అతిథిగా పాల్గొన్నున్నారు. ఈ మేరకు రాజంపేటలోని ఎమ్మెల్యే కార్యాలయం నుంచి ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం ఉదయం 9 గంటలకు స్థానిక హరితా కల్యాణ మండపంలో వలంటీర్ల సన్మాన సభ, 10.30కు మండల సర్వసభ్య సమావేశంలో హాజరవుతారన్నారు. కార్యక్రమాలకు మండల అధికారులు, ఎంపీటీసీలు, సర్పంచులు, జేసీఎస్ మండల ఇన్‌చార్జ్‌లు, సచివాలయం సిబ్బంది, వలంటీర్లు, మండల ముఖ్య నాయకులు తదితరులు హాజరుకావాలని కోరారు.

ప్రతి విద్యార్థి బడిబాట పట్టాలి

రామాపురం : ప్రతి ఒక్క విద్యార్థి ప్రభుత్వ పాఠశాలలో చేరాలని పీఎస్‌టీయూ రాష్ట్ర మైనార్టీ కన్వీనర్ సయ్యద్ మజహరుల్ హక్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు, జగనన్న విద్యా కానుక అమ్మఒడి, జగనన్న ఆణిముత్యాలు, మధ్యాహ్న భోజనంతో పాటు నాణ్యమైన విద్యను అందిస్తున్నామన్నారు. ప్రతి విద్యార్థి డిగ్రీతో బయటకు రావాలని సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆకాంక్ష అన్నారు. రాబోయే రోజుల్లో ప్రభుత్వ పాఠశాలలో అంతర్జాతీయ సిలబస్ కూడా తీసుకువచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు చేస్తోందని ఆయన తెలిపారు.

భూ అక్రమాలకు పాల్పడితే చర్యలు

సిద్దవటం(ఒంటిమిట్ట): మండల పరిధిలో ప్రభుత్వ భూములలో భూ అక్రమాలు చేస్తే అట్టివారిపై కఠిన చర్యలు తప్పవని భూ ఆక్రమణదారులను తహసీల్దార్ లక్ష్మీదేవి హెచ్చరించారు. ఈ సందర్భంగా శుక్రవారం స్థానిక రెవెన్యూ కార్యాలయంలో ఆమె మాట్లాడుతూ ఒకరి సర్వే నెంబర్‌లో ఉన్న ప్రభుత్వ భూమిని ఆక్రమణ చేసిన వారిపై శాఖ పరమైన చర్యలు తప్పవని ఆమె పేర్కొన్నారు. ఏమైనా సమస్యలు ఉంటే కార్యాలయానికి వచ్చి సమస్య పరిష్కరించుకోవాలని తెలియజేశారు.

ఎమ్మార్పీఎస్ రాయచోటి ఉపాధ్యక్షుడిగా అన్నయ్య

రాయచోటి అర్బన్ : ఎమ్మార్పీఎస్ రాయచోటి నియోజకవర్గ ఉపాధ్యక్షుడిగా గూటం అన్నయ్య మాదిగ ఎంపికయ్యారు. స్థానిక ప్రీతమ్ ఫంక్షన్ హాల్‌లో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు బి.మనోహర్ మాదిగ అధ్యక్షతన ఆ సంఘం జిల్లాస్థాయి కార్యకర్తల సమావేశం జరిగింది. సమావేశంలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందాక్రిష్ణమాదిగ ఆదేశాల మేరకు ఎమ్మార్పీఎస్ జాతీయ నేత వంగిమళ్ళ రమణయ్య మాదిగ నేతృత్వంలో శుక్రవారం ఈ ఎంపికను చేశారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాయచోటి మండల అధ్యక్షుడు ఆనంద్, సుండుపల్లె అధ్యక్షుడు మహదేవ్, సంబేపల్లె సి.వి.రమణ, చిన్నమండెం ఆంజనేయులు, నేతలు నాగలేశు, విజయ్, కరుణాకర్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంతో ఆరోగ్యకర పంటలు

రైల్వేకోడూరు : ప్రకృతి వ్యవసాయంతో ఆరోగ్యకర పంటలు పండించవచ్చని ప్రకృతి వ్యవసాయం మండల ఇన్‌చార్జ్ బి.ఉష తెలిపారు. శుక్రవారం ఏఓ కార్యాలయం వద్ద ఆర్‌బీకేలో ప్రకృతి వ్యవసాయం మండలస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాలలో సమస్యల గుర్తింపు, పరిష్కారం, రైతు గుర్తింపు రిజిస్ట్రేషన్ కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ప్రకృతి వ్యవసాయ రసాయన రహిత పద్ధతులు, ఘనజీవామృతం, బీజామృతంతో విత్తన శుద్ధి, రాజీలేని ప్రకృతి వ్యవసాయ సూత్రాలపై రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో యూనిట్ ఇంచార్జ్‌లు జయమ్మ, గోవిందు, పవన్ పాల్గొన్నారు.

ఆషాఢమాస పూజలు

పెనగలూరు : మండల కేంద్రంలోని శివాలయంలో అమ్మవారికి ఆషాఢమాసం పూజలను నిర్వహించినట్లు ఆలయ పూజారి రామలింగయ్య, గ్రామ పురోహితుడు చెంచు సుబ్బనరసయ్యలు తెలిపారు. కామాక్షమ్మ అమ్మవారిని పూలతో ప్రత్యేకంగా అలంకరించి ఆషాఢమాసం పూజలు నిర్వహించామన్నారు. కార్యక్రమంలో భక్తులు పాల్గొని అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు.

జగనన్న సురక్షతో పేదలందరికి రక్ష

రాజంపేట : అర్హులైన పేదలందరికి రక్షణ జగనన్న సురక్ష కార్యక్రమని రాజంపేట శాసనసభ్యుడు మేడా మల్లికార్జునరెడ్డి అన్నారు. శుక్రవారం రాజంపేటలో మేడా భవన్‌లో ఆయన మాట్లాడుతూ ప్రజలు సమస్యలను తెలుసుకొని తీర్చేందుకు ప్రభుత్వం జగనన్నకు చెబుదాం కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. ముఖ్యమంత్రి మరో అడుగు ముందుకు వేసి జగనన్న సురక్ష పేరిట గొప్ప కార్యక్రమం చేపట్టారన్నారు. ఇందుకు ఆయన ఎమ్మెల్యేగా నియోజకవర్గం నుంచి కృతజ్ఞతలను తెలియజేసుకుంటున్నానన్నారు. జగనన్న సురక్ష అనే గొప్ప కార్యక్రమాన్ని నియోజకవర్గం పరిధిలో 282 సచివాలయాల్లో ఉన్న అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. వైఎస్సార్‌సీపీ నాయకులు, సర్పంచులు, ఎంపీటీసీలు, వార్డు సభ్యులు, జేసీఎస్ మండల ఇన్‌చార్జి, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, కార్యకర్తలు ప్రతి ఒక్కరూ పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలన్నారు. సచివాలయ పరిధిలో నిర్వహించే సభకు వచ్చే ప్రజలకు సౌకర్యాలు కల్పించాలన్నారు. తాగునీరు, భోజన వసతి, షామియానాలు లాంటి ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రజలను ఆప్యాయంగా పలుకరించి ప్రేమతో వారి సమస్యలను విని సానుకూలంగా పరిష్కరించాలన్నారు. కార్యక్రమం సమస్యల పరిష్కారానికి చక్కటి వేదిక అన్నారు.

నందలూరులో..

నందలూరు(రాజంపేట) : ప్రతి ఒక్కరికి మేలు చేసేందుకు జగనన్న సురక్ష కార్యక్రమం మొదలెట్టినట్టు ఎంపీపీ మేడా విజయభాస్కర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక ఎంపీడీఓ సభా భవనంలో వలంటీర్లు, గృహసారథులకు శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన పేదలకు జగనన్న సురక్షలోని అన్ని సౌకర్యాలను కల్పించాలన్నారు. కార్యక్రమంలో మండల కో–ఆప్షన్ సభ్యుడు కలీం, ఎండీఓ సౌభాగ్య, తహసీల్దారు వైఎస్ సత్యప్రకాశ్, జిల్లా వక్ఫ్ బోర్డు సెక్రటరీ సయ్యద్ అమీర్, ఎంఎల్‌ఓ శ్రీనువాసులు, వైఎస్సార్‌సీపీ నాయకులు పునగాని గుణయాదవ్, అన్నం నాగేంద్ర, పసుపులేటి సుబ్రమణ్యం, యల్లంరాచపల్లె సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు. అనంతరం ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జగనన్న సురక్ష కార్యక్రమాన్ని వలంటీర్లతో కలిసి అధికారులు, ప్రజాప్రతినిధులు వీక్షించారు.



పెనగలూరు: మాట్లాడుతున్న కొండూరు అజయ్ రెడ్డి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి

ఓబులవారిపల్లెలో..

ఓబులవారిపల్లె : జగనన్న సురక్ష కార్యక్రమాన్ని అర్హులైన పేద ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఏపీటీడీసీ డైరెక్టర్ వత్తలూరు సాయికిషోర్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో జగనన్న సురక్ష కార్యక్రమం ప్రారంభోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రితో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్సులో అధికారులతో కలిసి సాయికిషోర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామస్వరాజ్యాన్ని సచివాలయాలతో ముఖ్యమంత్రి సాకారం చేశారని, తద్వారా ప్రజల వద్దకే పాలన అందిస్తున్నారన్నారు. ప్రస్తుతం జగనన్న సురక్ష పథకం ప్రవేశపెట్టి వివిధ రకాల సరిఫికెట్లు కోసం ఇబ్బందులు పడుతున్న పేద ప్రజలకు పూర్తిస్థాయిలో ఉచితంగా అందించేందుకు జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారన్నారు. దీని ద్వారా ప్రజలకు 11 రకాల సేవలు గురించి అవగాహన కల్పించి పరిష్కారం చేయాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ విజయారావు, తహసీల్దార్ పుల్లారెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ రామ్మోహన్ , సీనియర్ నాయకులు కొమ్మిరెడ్డి సుబ్బారెడ్డిలు పాల్గొన్నారు.

పుల్లంపేటలో..

పుల్లంపేట : జగనన్న సురక్ష పథకాన్ని అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని పుల్లంపేట మండల కన్వీనర్ ముస్తాక్ కోరారు. శుక్రవారం అప్పారాజు గ్రామ సచివాలయంలో సచివాలయ సిబ్బంది, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు జగనన్న సురక్ష పథకం ద్వారా ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి వీడియో కాన్ఫరెన్సును వీక్షించారు. కార్యక్రమంలో వలంటీర్లు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పెనగలూరులో..

పెనగలూరు : జగనన్న సురక్ష కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని రాష్ట్ర స్కిల్ డెవలప్‌మెంట్ చైర్మన్ కొండూరు అజయ్‌రెడ్డి అన్నారు. మంగళవారం సచివాలయ సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది, గ్రామ వలంటీర్లతోపాటు మండలస్థాయి అధికారులతో ఎంపీడీఓ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నెలరోజులపాటు జరిగే జగనన్న సురక్ష కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలన్నారు. ముఖ్యంగా వలంటీర్లు మూడు రోజులపాటు ప్రతి ఇంటికీ వెళ్లి అందుతున్న సంక్షేమ పథకాలు గురించి ఆరాతీసి ఎవరికైనా పథకాలు అందకుంటే వారికి అందేలా చర్యలు చేపట్టాలన్నారు. గతంలో ఒక్కొక్క సర్టిఫికెట్‌కు రూ. 50లు చొప్పున ఫీజు వసూలు చేసేవారని, ఇకపై రూపాయి కూడా తీసుకోరాదన్నారు. కార్యక్రమంలో సచివాలయ మండల కన్వీనర్ లేబాకు వెంకటరెడ్డి, ముద్రపల్లి సర్పంచ్ శివయ్య నాయుడు, వివిధ శాఖల అధికారులు, వలంటీర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

చిన్నమండెంలో..

చిన్నమండెం : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకొని అమలు చేయనున్న జగనన్న సురక్ష కార్యక్రమాన్ని పక్కాగా అమలుపరచాలని మండల స్థాయి అధికారి దివాకర్‌నాయక్ పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని దేవగుడిపల్లె, దేవలంపేట, బోనమల గ్రామ సచివాలయంలో సచివాలయ సిబ్బంది, వలంటీర్లకు సమావేశం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో వైఎస్ఆర్‌సీపీ నాయకుడు నిరంజన్ రెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ చుక్కా అంజనప్ప, ఎంపీటీసీ రమణ, సర్పంచులు అమృతమ్మ, అఫ్రోజ్, మంజుల, వైఎస్సార్‌సీపీ నాయకులు జయశంకర్‌రెడ్డి, జేసీబీ శేఖర్, ఖాజామొహిద్దీన్, వలంటీర్లు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఒంటిమిట్టలో..

ఒంటిమిట్ట : జగనన్న సురక్షతో అర్హులై కూడా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందని ప్రతి ఒక్కరికి స్వయంగా మండల స్థాయి అధికారులు ఇంటి వద్దకే వచ్చి లబ్ధిదారుల వివరాలు తీసుకుని ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చేస్తారని మండల ప్రత్యేక అధికారి సురేష్ కుమార్ అన్నారు. శుక్రవారం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లాంఛనంగా జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించిన సందర్భంగా స్థానిక ఆర్‌బీకే కేంద్రంలోని టీవీలో ప్రారంభ కార్యక్రమాన్ని వలంటీర్లు, మండల అధికారులతో కలిసి ఆయన వీక్షించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ రెడ్డయ్య, తహసీల్దార్ మాధవి లత, వ్యవసాయ శాఖ అధికారి కిరణ్ కుమార్‌రెడ్డి, ఈఓపీఆర్‌డీ రంగయ్య, ఇతర అధికారులు, వలంటీర్లు పాల్గొన్నారు.

జన భాగీరథితో అంగన్‌వాడీల అభివృద్ధికి దోహదం



అన్నప్రాసన చేస్తున్న సీడీపీఓ పద్మావతి

రామాపురం : జన భాగీరథి కార్యక్రమంతో అంగన్‌వాడీ కేంద్రాల అభివృద్ధికి దోహదపడుతుందని లక్కిరెడ్డిపల్లె ఐసీడీఎస్ సీడీపీఓ పద్మావతి పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని సరస్వతిపల్లె గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో జన భాగీరథి కార్యక్రమాన్ని నిర్వహించారు. పిల్లలకు అన్నప్రాసన చేశారు. మాట్లాడుతూ ఐసీడీఎస్ శాఖ నుంచి చిన్న పిల్లలు, గర్భిణులకు అందిస్తున్న సేవలు గురించి తెలియజేశారు. పిల్లల జీవితంలో మొదటి ఆరు సంవత్సరాలు అత్యంత విలువైనవని, మూడేళ్ల వరకు తల్లి ఒడికి ఇంటికి పరిమితమైన పిల్లలు తరువాత బయట ప్రపంచాన్ని అర్థం చేసుకునే ప్రయత్నం చేస్తారన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీలు తదితరులు పాల్గొన్నారు.

సన్మానం

నందలూరు(రాజంపేట) : యూటీఎఫ్ ఆధ్వర్యంలో ఎంఈఓలు గంగిరెడ్డి, అనంతకృష్ణతోపాటు ఉపాధ్యాయులు చంద్ర, ఓబులరెడ్డి, బీవీ సుబ్బరాయుడు, రమేష్‌జోషిలకు శుక్రవారం ఘనంగా సన్మానించారు. నందలూరు జెడ్పీ హైస్కూల్ ఆవరణలో ఈ సత్కార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓలు మాట్లాడుతూ జిల్లా స్థాయిలో విద్యాభివృద్ధి పరంగా నందలూరు కీర్తిప్రతిష్టలు పెరిగాయన్నారు. కార్యక్రమంలో యూటీఎఫ్ నాయకులు రౌఫ్‌బాషా, శామ్యూల్, కృపానందం, శివవరప్రసాద్, నూకల నరసింహులు, హరినాథ్, ఇమాంబాషా, సుధాకర్, చిన్నరెడ్డన్న, ఆనంద్, నిత్యపూజ, రమణ, పిచ్చయ్య, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

విధులను సక్రమంగా నిర్వర్తించాలి

చిట్వేలి : అంగన్‌వాడీ కార్యకర్తలు క్షేత్రస్థాయిలో విధులను సక్రమంగా నిర్వర్తించాలని ప్రభుత్వవిప్ కొరముట్ల శ్రీనివాసులు సూచించారు. శుక్రవారం చిట్వేలి నూతన అంగన్‌వాడీ కార్యాలయాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ పని సౌలభ్యం కోసమే చిట్వేలి, పెనగలూరు మండలాలకు ప్రాజెక్టు కార్యాలయాన్ని ప్రభుత్వం మంజూరు చేయడం సంతోషదాయకమన్నారు. ఈ ప్రాజెక్టు పరిధిలోని 300 మంది వర్కర్లు, ఆయాలు బాధ్యతాయుతంగా విధులను నిర్వహించి మంచి పేరు తేవాలని సూచించారు. స్కిల్ డెవలప్‌మెంట్ చైర్మన్ అజయ్ రెడ్డి మాట్లాడుతూ అంగన్‌వాడీలలో త్వరితగతిన ఖాళీలను భర్తీ చేసి తల్లి, పిల్లలకు మరింత చేరువయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమానికి ఐసీడీసీ చిట్వేలి ప్రాజెక్టు సీడీపీఓ రాజేశ్వరి అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ చెవ్వు శ్రీనివాసులు రెడ్డి, ఎల్‌వీ మోహన్ రెడ్డి, ఉమామహేస్వర్ రెడ్డి, ఎంపీపీ చంద్ర, లింగం లక్ష్మీకర్, ఎంపీడీఓ రామసుబ్బారెడ్డి, సూపర్‌వైజర్లు వసుంధర, విజయకుమారి, సురేఖ రాణి, సుబ్బలక్ష్మి, అంగన్‌వాడీ కార్యకర్తలు, హెల్పర్లు తదితరులు పాల్గొన్నారు.



కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే తదితరులు

నివాళి

రైల్వేకోడూరు : మండలంలోని అనంతరాజుపేట పంచాయతీలోని తంబిళ్ళవారిపల్లెలో వైఎస్సార్‌సీపీ నాయకుడు బత్తిన శశికుమార్‌రెడ్డి మామ రక్కాసి చెంగల్‌రెడ్డి శుక్రవారం ఉదయం మృతిచెందాడు. విషయం తెలుసుకున్న ప్రభుత్వవిప్ కొరముట్ల శ్రీనివాసులు తంబిళ్ళవారిపల్లెలో చెంగల్‌రెడ్డి మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించి, అంత్యక్రియల్లో పాల్గొన్నారు. అలాగే మండలంలోని అనంతరాజుపేట వైఎస్సార్‌సీపీ సర్పంచ్ సుంకేసుల పెంచలమ్మ గురువారం మృతిచెందిన విషయం తెలుసుకున్న కొరముట్ల శుక్రవారం అనంతరాజుపేట అరుంధతివాడలోని ఆమె స్వగృహానికి వెళ్లి వారి కుటుంబీకులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు కొల్లం గంగిరెడ్డి, జిల్లా వ్యవసాయ సలహామండలి చైర్మన్ పంజం సుకుమార్‌రెడ్డి, జిల్లా టూరిజం డైరెక్టర్ సుధాకర్‌రాజు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల రారాజు సీఎం జగన్

– గడప గడపకు మన ప్రభుత్వంలో ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి

రాయచోటి టౌన్ : సంక్షేమ పథకాల రారాజు సీఎం జగన్‌మోహన్‌రెడ్డిని వైఎస్సార్‌సీపీ అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు, రాయచోటి ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. శుక్రవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో రాయచోటి రూరల్ పరిధిలోని గ్రామాలలో పర్యటించారు. ఈ కార్యక్రమంలో భాగంగా దిగువ అబ్బవరం కమ్మపల్లె, దళితవాడ, ఎగువ ఇందుకూరు పల్లె, దిగువ ఇందుకూరుపల్లె, విజయనగరం కాలనీ, కుమ్మరపల్లె, నక్కవాండ్లపల్లెలో ప్రజలతో మమేకమవుతూ అర్హులకు సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకుంటూ సమస్యలు తలెత్తిన చోట అక్కడిక్కడే అధికారులను పిలిచి అర్హత కలిగిన వారికి అక్కడిక్కడే సంక్షేమ పథకాలు అందేలా అధికారులకు ఆదేశాలు ఇస్తూ కార్యక్రమాన్ని కొనసాగించారు.

బలిజ కులాల సంక్షేమానికి కృషి చేస్తున్న ప్రభుత్వం జగనన్న ప్రభుత్వమేనన్నారు. కాపు నేస్తం పథకం ద్వారా బలిజ కుటుంబ మహిళలు ఆనందం వ్యక్తం చేశారు. వెనుకబడిన కాపులు కుటుంబాలు కాపు నేస్తం ద్వారా ఆర్థికంగా పురోగతి సాధిస్తున్నాయని వారు తెలిపారు. దిగువ అబ్బవరం గ్రామంలో లబ్ధిదారులకు రూ.7,59,56,074లు వివిధ పథకాల రూపంలో లబ్ధిదారుల ఖాతాల్లోకి చేరాయన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పోలు సుబ్బారెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు వెంకటేశ్వరరెడ్డి, బీసీ నాయకుడు పల్లపు రమేష్, ఏపీఐఐసీ డైరెక్టర్ రాయవరం శ్రీనివాసరెడ్డి, సర్పంచ్ ప్రభావతమ్మ, తిరుపాల్ నాయుడు, ఎంపీటీసీ చిట్టెమ్మ, ఆంజనేయులు నాయుడు, బద్రి, సుబ్రహ్మణ్యం, దివాన్, వెంకట్రామిరెడ్డి, రఘురామిరెడ్డి, కో– ఆప్షన్ అయ్యావారురెడ్డి, సుగవాసి శ్యామ్, ఏవీ రమణ, పెద్దిరెడ్డి,



లబ్ధిదారుతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి

ఆశిష్‌రెడ్డి, శివయ్య నాయుడు, కొత్తిమీర ప్రసాద్, బాబు, ప్రసాద్, శ్రీనాథ్, చిన్నప్ప, అశోక్, భరత్, రాంబాబు, శ్రావణ్‌కుమార్, చౌడం వెంకట ప్రసాద్, సాయిరాం, సిద్దప్ప, ఆదినారాయణ, ఓబిలేసు, మేకల శివారెడ్డి, వాటం కృష్ణారెడ్డి, వీరభద్రయ్య, ఆర్.రెడ్డెయ్య తదితరులు పాల్గొన్నారు.

సర్వాంగ సుందరంగా క్రికెట్ స్టేడియం రూపుదిద్దుకోవాలి

క్రికెట్ స్టేడియం సర్వాంగ సుందరంగా రూపుదిద్దుకోవాలని అధికారులకు ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి సూచించారు. పట్టణ పరిధిలోని నక్కవాండ్లపల్లె సమీపంలో నిర్మిస్తున్న క్రికెట్ స్టేడియం నిర్మాణ పనులను శుక్రవారం ఆయన పరిశీలించారు. స్టేడియంలో ప్లేగ్రౌండ్, ప్రహరీ గోడ నిర్మాణ పనులు, అథ్లెటిక్ ట్రాక్, ఫ్లడ్ లైట్లు, రహదారుల నిర్మాణాలపై అర్అండ్‌బీ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గిరీష్ రావు, గుత్తేదారులతో చర్చించారు. ఆగస్టులోపు పనులు పూర్తి చేయాలని సూచించారు. అనంతరం రాయచోటి – సుండుపల్లె రోడ్డులో శిబ్యాల గ్రామ సమీపంలో నిర్మాణంలో ఉన్న టిడ్కో నిర్మాణాలు శ్రీకాంత్‌రెడ్డి పరిశీలించారు.

వైద్య రంగంలో విప్లవాత్మక మార్పులు



రాయచోటి: వైఎస్సార్ విలేజ్ క్లీనిక్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి

రాయచోటి : వైద్య రంగంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చారని ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి అన్నారు. రాయచోటి రూరల్ మండలం దిగువ అబ్బవరంలో నూతనంగా నిర్మించిన వైఎస్సార్ విలేజ్ హెల్త్ క్లీనిక్ నూతన భవనం ప్రారంభంలో శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ క్లీనిక్‌లో 12 రకాల వైద్య సేవలు అందించడంతోపాటు 14 రకాల వైద్య పరీక్షలు నిర్వహిస్తారన్నారు. 65 రకాల మందుల తోపాటు 67 రకాల బేసిక్ మెడిసన్ ఎక్విప్‌మెంట్ అందుబాటులో ఉందన్నారు.

విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి

రాయచోటి అర్బన్ : స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆర్‌ఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు చంద్రకాంత్ డిమాండ్ చేశారు. విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలంటూ ఆయన శుక్రవారం విద్యార్థులతో కలసి కళాశాల ఎదుట నిరసన ప్రదర్శన చేశారు. ఆయన మాట్లాడుతూ కళాశాలలో మౌలిక వసతులు లేవన్నారు. అధ్యాపకుల కొరత ఉందన్నారు. ఇప్పటి వరకు విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు అందుబాటులో లేవన్నారు. కార్యక్రమంలో ఆర్‌ఎస్‌యూ నేతలు సాయి, శివకుమార్, కిరణ్, నాగార్జునతోపాటు పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

నిబంధనలు పాటించని పాఠశాలను సీజ్‌చేయాలి – ఏఐఎస్‌ఏ

ప్రభుత్వ నియమ, నిబంధనలు పాటించని పట్టణంలోని భాష్యం పాఠశాలను వెంటనే సీజ్ చేయాలని ఏఐఎస్‌ఏ జిల్లా అధ్యక్షుడు తుమ్మల లవకుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం సాయంత్రం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా భాష్యం పాఠశాల యాజమాన్యం సాయంత్రం వరకు తరగతులను నిర్వహిస్తుండడం దారుణమన్నారు. సమావేశంలో ఏఐఎస్‌ఏ జిల్లా అధ్యక్షుడు కిరణ్‌కుమార్, ఏరియా అధ్యక్షుడు సతీష్‌కుమార్‌లు పాల్గొన్నారు.

ఐటీఐ కళాశాలలో ఎస్ఎఫ్ఐ కమిటీ ఎన్నిక

రైల్వేకోడూరు : కోడూరులో ఉన్న ఐటీఐ కళాశాలలో శుక్రవారం ఎస్ఎఫ్ఐ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి నరసింహ, జిల్లా ఉపాధ్యక్షుడు రమణలు మాట్లాడుతూ కరువు కాటకాలతో నిరుద్యోగ యువకులు ఐటీఐ పూర్తి చేసుకుని తగిన ఉద్యోగాలు లేక ఉపాధి కోసం వలస వెళ్తున్నారని తెలిపారు. ఇందుకు ప్రభుత్వం తక్షణం స్పందించి మాలాంటి నిరుద్యోగులకు మంగంపేటలోని ఏపీఎండీసీలో ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. అనంతరం ఎస్ఎఫ్ఐ నూతన కమిటీని 14మందితో ఎన్నుకున్నారు. కార్యక్రమంలో ఐటీఐ కళాశాల అధ్యక్షుడు భార్గవ్, కార్యదర్శి వినోద్, ఎస్ఎఫ్ఐ సహాయ కార్యదర్శులు లోకేష్, నవనీత్, ప్రవీణ్, వెంకట్, ఉదయ్‌రెడ్డి, ఉపాధ్యక్షులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరాన్ని ఉపయోగించుకోండి

ఓబులవారిపల్లె : ముక్కా రూపానందరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం పెనగలూరులో నిర్వహించే ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఫౌండేషన్ అధ్యక్షుడు ఆదివారం పెనగలూరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పెద్ద ఎత్తున ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు తిరుపతి అరవింద కంటి వైద్యులు రూపానందరెడ్డి ఫౌండేషన్ ద్వారా ఉచిత వైద్య సేవలు అందిస్తున్నామన్నారు. వైద్య పరీక్షలు అనంతరం శస్త్ర చికిత్స అవసరమైన రోగులకు ఉచితంగా తిరుపతికి తీసుకెళ్లి కంటి ఆపరేషన్లు నిర్వహించి తిరిగి స్వగ్రామానికి తీసుకువస్తామన్నారు.

ఆలయానికి విరాళం అందజేత

మండలంలోని పెద్దఓరంపాడు పంచాయతీ పెరుమాలపల్లె దళితవాడ గ్రామంలోని రామాలయం నిర్మాణానికి ముక్కా రూపానందరెడ్డి ఫౌండేషన్ ద్వారా శుక్రవారం ఫౌండేషన్ అధ్యక్షులు ముక్కా రూపానందరెడ్డి రూ. 50 వేలును గ్రామస్తులకు అందజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి ముక్కా సాయివికాస్ రెడ్డి, సీనియర్ నాయకుడు బత్తిన వేణుగోపాల్ రెడ్డి, సర్పంచ్ అరవ శ్రీధర్, గ్రామస్తులు బాబు, రవి, చంద్ర, జయరామయ్య, తిరుపతయ్య పాల్గొన్నారు.



చెక్కును అందజేస్తున్న ముక్కా రూపానందరెడ్డి

తాగునీటి బోరు ప్రారంభం



తాగునీటి బోరును ప్రారంభిస్తున్న కొల్లం గంగిరెడ్డి

పుల్లంపేట : మండల పరిధిలోని వత్తలూరు దళితవాడ గ్రామంలో రూ.2.50 లక్షలతో శుక్రవారం నియోజకవర్గ సీనియర్ నాయకుడు కొల్లం గంగిరెడ్డి, ఉపసర్పంచ్ మూరే శంకర్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం తాగునీటి బోరును ప్రారంభించారు. గ్రామస్తులు తాగునీరు అందక ఇబ్బందులు పడుతుంటే వెంటనే స్పందించి తాగునీటి బోరును ఏర్పాటు చేయడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. అలాగే వత్తలూరు సచివాలయంలో వలంటీర్లకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించిన వలంటీర్లను సన్మానించారు. వైఎస్సార్‌సీపీ నాయకుడు సుబ్బారెడ్డి, శంకర్ రెడ్డి, బాబు, వీఆర్‌ఓ నవీన్, పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పశు వధశాలల ఏర్పాటుకు స్థల పరిశీలన

రాయచోటి అర్బన్ : బక్రీద్ పండుగను పురస్కరించుకుని పట్టణంలో తాత్కాలిక పశువధశాలల ఏర్పాటుకు అవసరమైన స్థలాలను శుక్రవారం మున్సిపల్ చైర్మన్ చిల్లీస్ ఫయాజ్‌బాషా, కౌన్సిలర్లు, అధికారులతో కలసి పరిశీలించారు. ఏర్పాట్లను త్వరగా పూర్తి చేయాలంటూ అధికారులను ఆదేశించారు. బక్రీద్ పండుగను పురస్కరించుకుని అల్లాహ్‌కు జంతువులను ఖుర్బానీ ఇవ్వడం, అందుకు మున్సిపల్ పాలక వర్గం తగ్గ ఏర్పాట్లను చేయడం ఆనవాయితీగా వస్తోంది. ఈ యేడాది కూడా పండుగను పురస్కరించుకుని ఖుర్బానీ ఇచ్చేందుకు అనువైన స్థలాలను వారు పరిశీలించి మాట్లాడారు. తాత్కాలిక పశువధశాలల ఏర్పాటుకు ఠాణా వద్ద ఉన్న మండీల స్థలం, బండ్లపెంట దర్గావద్ద, మార్కెట్ యార్డులో ఉన్న స్థలాన్ని పరిశీలించామన్నారు. అక్కడ ఆయా ప్రాంతాలను మున్సిపల్ సిబ్బంది ముందస్తుగా శుభ్రం చేసి, బ్లీచింగ్ పౌడర్‌ను చల్లాలన్నారు. సదరు స్థలంలో ఖుర్బానీ ఇచ్చేందుకు అవసరమైన నీటివసతి, శానిటేషన్ పనులు చేపట్టేలా చూడాలంటూ కమిషనర్‌కు సూచించారు. వెంటనే ఏర్పాట్లు పూర్తిచేయాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఫయాజుర్ రహిమాన్, కౌన్సిలర్ గౌస్‌ఖాన్, వైఎస్ఆర్‌సీపీ నేతలు ఇర్ఫాన్, జుబేర్, మున్సిపల్ ఆర్ఐ మల్లికార్జున, ఏఈలు క్రిష్ణారెడ్డి, తిరుమలరావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ కొండయ్యతోపాటు పారిశుధ్య విభాగం అధికారులు, సిబ్బందిలు పాల్గొన్నారు.



పండ్ల మండీల వద్ద స్థలాన్ని పరిశీలిస్తున్న దృశ్యం

ఇరు వర్గాలపై కేసు నమోదు

ఒంటిమిట్ట : మండల పరిధిలోని మంటపంపల్లె గ్రామంలోని అరుంధతివాడలో గురువారం ఇరు వర్గాల మధ్య ఘర్షణ జరిగి, ఇద్దరికి తీవ్రగాయాలు, మరొకరికి స్వల్ప గాయాలు అయిన విషయంలో ఇరు వర్గాలపై కేసు నమోదు చేసినట్లు శుక్రవారం ఒంటిమిట్ట ఎస్ఐ మధుసూదన్ రావు తెలిపారు. ఎస్ఐ కథనం మేరకు మంటపంపల్లెలో గురువారం గంగమ్మ జాతర సందర్భంగా జంతు బలి జరిగింది. ఈ బలిలో మంటపంపల్లె అరుంధతి కాలనీకి చెందిన వారికి మేటీల పరంగా వాగ్వాదం జరిగి పెద్ద ఘర్షణకు దారి తీసింది. ఈ ఘర్షణలో రెండు వర్గాలలో ఒక వర్గం వారైన ముక్కర రాంప్రసాద్(29), అనుపలి మహేష్(26) అనే యువకుల తలలకు తీవ్ర గాయాలయ్యాయి. మరొక వర్గంలో సుబ్బనరసయ్య(65) అనే వృద్ధుడికి స్వల్ప గాయాలయ్యాయి. ఇందుకు సంబంధించి ఇరువర్గాలకు సంబంధించిన పరస్పర ఫిర్యాదులు చేయడంతో ఇరువర్గాలపై కేసు నమోదు చేసి విచారిస్తునట్లు ఎస్ఐ తెలిపారు.

నేడు అనంతపురం, కోనంపేటల్లో జగనన్న సురక్ష

లక్కిరెడ్డిపల్లె : మండలంలో ఉదయం 9 గంటలకు జగనన్న సురక్ష కార్యక్రమాన్ని అనంతపురం, కోనంపేట సచివాలయంలో ప్రారంభించనున్నట్లు ఎంపీడీఓ వెంకటరమణారెడ్డి పేర్కొన్నారు. వలంటీర్లు ప్రతి ఇంటింటిని సందర్శించి వారికి అవసరమైన సర్టిఫికెట్ డాక్యుమెంట్స్, స్కీమ్ బెనిఫిట్స్, ఇతర సమస్యలను తెలుసుకొని యాప్‌లో వివరాలు నమోదు చేసుకొని ఉచితంగా వాటిని అందజేయాలన్నారు.

జగన్ ప్రభుత్వంలో కళలకు పూర్వ వైభవం

రామాపురం : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వంలో కళలకు మంచి గుర్తింపు లభిస్తోందని మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ గడికోట జనార్ధన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సాంస్కృతిక విభాగానికి సంబంధించి మండల స్థాయిలో నూతన కమిటీ ఏర్పాటు ముఖ్య ఉద్దేశం గ్రామాల్లో మూలన పడిన కళను బయటికి తీయడానికి గ్రామాల వారీగా ఒకొక్క గ్రామానికి ఇద్దరు చొప్పున కమిటీ సభ్యలను ఎన్నుకొని ఆ గ్రామంలో కళాకారులను గుర్తించి తగిన ప్రోత్సాహం కల్పించే విధంగా కమిటీ తోడ్పడుతుందన్నారు. మండల అధ్యక్షుడిగా ప్రసాద్‌రెడ్డి, ఉపాధ్యక్షుడిగా చెన్నారెడ్డి, మండల కన్వీనర్ మాజీ మండల అధ్యక్షుడు జనార్ధన్‌రెడ్డి, కోశాధికారిగా దామోదర్‌నాయుడు, మండల కో–ఆర్డినేటర్ వీరారెడ్డి, జెడ్పీటీసీ సభ్యులు రమణ, సర్పంచ్ నాగభూషన్‌రెడ్డి, రాచపల్లె సర్పంచ్ మండల స్థాయిలో మరో 23 మందిని కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు. సమావేశంలో వెంకటరెడ్డి, రాష్ట్ర ప్రచార కార్యదర్శి వెంకటసుబ్బారెడ్డి, వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు పెద్దిరెడ్డి, ఆదినారాయణరెడ్డి తదితరులు హాజరయ్యారు.

వైద్య శిబిరాన్ని సందర్శించిన ఏపీటీడీసీ డైరెక్టర్

ఓబులవారిపల్లె : చిన్నఓరంపాడు గ్రామంలోని లేక్షణ ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని సాయికిషోర్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా తిరుపతి రమాదేవి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి వారిచే నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంలో రోగులకు అందించిన సేవలు గురించి వైద్యులు ఉపేంద్ర వివరించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ దుర్గా ప్రసాద్, సుకుమార్ తదితరులు పాల్గొన్నారు.



వైద్య శిబిరంలో పాల్గొన్న సాయికిషోర్ రెడ్డి